# సంఖ్యా కాండము 30వ అధ్యాయము

## మ్రొక్కుబడులు

1 మోషే ఇశ్రాయేలీయులయొక్క గోత్రాధిపతులతో ఇట్లనెను 2 - ఇది యెహోవా ఆజ్ఞాపించిన సంగతి. ఒకడు యెహోవాకు
మ్రొక్కుకొనిన యెడల, లేక తాను బద్ధుడగుటకు ప్రమాణము చేసిన యెడల, అతడు తన మాటతప్పక తన నోటనుండి వచ్చినదంతయు
నెరవేర్చవలెను. 3 మరియు ఒక స్త్రీ బాల్యమున తన తండ్రి యింట నుండగా యెహోవాకు మ్రొక్కుకొని బద్ధురాలైన యెడల, ఆమె
తండ్రి ఆమె మ్రొక్కుబడిన ఆమె కలుగజేసికొనిన బాధ్యతను విని దానిగూర్చి ఊరకొనిన యెడల, 4ఆమె మ్రొక్కుబడులన్నియు నిలుచును.
ఆమె తను బద్ధురాలగుటకు పెట్టుకొనిన ఒట్టు నిలుచును. 5 ఆమె తండ్రి వినిన దినమున ఆక్షేపణచేసినయెడల, ఆమె మ్రొక్కుబడులలో
ఏదియు, ఆమె తనమీద పెట్టుకొనిన బాధ్యతలో ఏదియు నిలువకపోవును. 6 ఆమె తండ్రి దానికి ఆక్షేపణ చేసెను గనుక యెహోవా
ఆమెను క్షమించును. 7ఆమెకు వివాహమైన తరవుఆత ఆమె మ్రొక్కుకొనిన మ్రొక్కుబళ్లయినను, నిరాలోచనగా ఆమె తనమీద పెట్టుకొనిన
ఒట్టులైనను ఆమెమీద నుండుట ఆమె భర్త విని, దాని గూర్చి వినిన దినమున అతడు ఊరకుండుట తటస్థించిన యెడల, ఆమె మ్రొక్కు
బళ్లను ఆమె తలమీద పెట్టుకొనిన ఒట్టును నిలుచును. 8 ఆమె భర్త వినిన దినమందే ఆక్షేపణ చేసినయెడల, అతడు ఆమె మ్రొక్కుకొనిన
మ్రొక్కుబడిని ఆమె నిరాలోచనగా తనమీద పెట్టుకొనిన ఒట్టులను రద్దుచేసినవాడగును; యెహోవా ఆమెను క్షమించును. 9 విధవరాలు
గాని విడనాడబడినదిగాని తన మీద పెట్టుకొనిన ప్రతి మ్రొక్కుబడి నిలుచును. 10 ఆమె తన భర్తయింట ఉండి మ్రొక్కుకొనిన యెడల
నేమి, ప్రమాణముచేసి తనమీద ఒట్టు పెట్టుకొనినయెడలనేమి, 11 తరువాత ఆమె భర్త విని దానిగూర్చి ఆక్షేపణ చేయక ఊరకుండిన
యెడల, ఆమె మ్రొక్కుబడులన్నియు నిలుచును; ఆమె తనమీద పెట్టుకొనిన ప్రతి ఒట్టును నిలుచును. 12 ఆమె భర్త వినిన దినమందే
వాటిని బొత్తిగా రద్దు చేసినయెడల, ఆమె మ్రొక్కుబళ్లను గూర్చియు, ఆమె మీది ఒట్టును గూర్చియు ఆమె పలికినదేదియు నిలువక
పోవును; ఆమె భర్త వాటిని రద్దుచేసెను గనుక యెహోవా ఆమెను క్షమించును. 13 ప్రతిమొక్కుబడిన, తన్ను తాను దుఃఖపరచుకొందునని
ప్రమాణపూర్వకముగా తన మీద పెట్టుకొనిన ప్రతిబాధ్యతను ఆమె భర్త స్థిరపరచవచ్చును, రద్దు చేయవచ్చును. 14 అయితే ఆమె భర్త
నానాట దానిగూర్చి ఊరకొనుచు వచ్చినయెడల, వాడు ఆమె మీదనున్న ఆమె మ్రొక్కుబడులన్నిటిని ఆమె ఒట్టులన్నిటిని స్థిరపరచిన
వాడగును. అతడు వినిన దినమున దానిగూర్చి ఊరకుండుటవలన వాటిని స్థిరపరచెను. 15 అతడు వినిన తరువాత వాటిని బొత్తిగా
రద్దుచేసిన యెడల, తానే ఆమె దోషశిక్షను భరించును. 16 ఇవి భర్తను గూర్చియు, భార్యనుగూర్చియు, తండ్రినిగూర్చియు, బాల్యమున
తండ్రి యింట నున్న కుమార్తెనుగూర్చియు యెహోవా మోషేకు ఆజ్ఞాపించిన కట్టడలు.

**Numbers 30** : ***Vows to be kept. The cases wherein vows might be released.*** 30:1 And Moses
spake unto the heads of the tribes concerning the children of Israel, saying, This is the thing which the LORD hath commanded.
30:2 If a man vow a vow unto the LORD, or swear an oath to bind his soul with a bond; he shall not break his word, he shall do
according to all that proceedeth out of his mouth. 30:3 If a woman also vow a vow unto the LORD, and bind *herself* by a bond,
*being* in her father's house in her youth; 30:4 And her father hear her vow, and her bond wherewith she hath bound her soul, and
her father shall hold his peace at her: then all her vows shall stand, and every bond wherewith she hath bound her soul shall stand.
30:5 But if her father disallow her in the day that he heareth; not any of her vows, or of her bonds wherewith she hath bound her
soul, shall stand: and the LORD shall forgive her, because her father disallowed her. 30:6 And if she had at all an husband, when
she vowed, or uttered ought out of her lips, wherewith she bound her soul; 30:7 And her husband heard *it,* and held his peace at
her in the day that he heard *it:* then her vows shall stand, and her bonds wherewith she bound her soul shall stand. 30:8 But if her
husband disallowed her on the day that he heard *it;* then he shall make her vow which she vowed, and that which she uttered with
her lips, wherewith she bound her soul, of none effect: and the LORD shall forgive her. 30:9 But every vow of a widow, and of
her that is divorced, wherewith they have bound their souls, shall stand against her. 30:10 And if she vowed in her husband's
house, or bound her soul by a bond with an oath; 30:11 And her husband heard *it,* and held his peace at her, *and* disallowed her
not: then all her vows shall stand, and every bond wherewith she bound her soul shall stand. 30:12 But if her husband hath utterly
made them void on the day he heard *them; then* whatsoever proceeded out of her lips concerning her vows, or concerning the
bond of her soul, shall not stand: her husband hath made them void; and the LORD shall forgive her. 30:13 Every vow, and every
binding oath to afflict the soul, her husband may establish it, or her husband may make it void. 30:14 But if her husband
altogether hold his peace at her from day to day; then he establisheth all her vows, or all her bonds, which *are* upon her: he
confirmeth them, because he held his peace at her in the day that he heard *them.* 30:15 But if he shall any ways make them void
after that he hath heard *them;* then he shall bear her iniquity. 30:16 These *are* the statutes, which the LORD commanded Moses,
between a man and his wife, between the father and his daughter, *being yet* in her youth in her father's house.